


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అన్నమయ్య

బుధవారం | 25 జూన్ 2025

పేజీలు 8


# హద్దు మీరుతున్న సోషల్ మీడియా

- ఇష్టారాజ్యంగా పోస్టులు,,
- వ్యక్తిగత ప్రతిష్టలకు భంగం కలిగేలా వ్యవహారాలు,,,
- అడ్డు అదుపు లేని వ్యవహారాలు,,,
- సరైన చట్టం లేకపోవడంతో ఇష్టారాజ్యంగా ఆకతాయిలు,,,

సోషల్ మీడియా ప్రస్తుతం చాలామంది యువతతో పాటు పెద్దవారు కూడా ఈ మీడియాను నమ్ముకునే ముందుకెళ్తున్నారు. అయితే సోషల్ మీడియాలో వచ్చేవన్నీ నిజం అనుకుంటే మాత్రం పప్పులో కాలేసినట్లే. ఇప్పటికే అనేకమంది సోషల్ మీడియాలో వచ్చేవన్నీ నిజాలను సర్వస్వం కోల్పోయిన సందర్భాలు ఉన్నాయి. అలాగే సోషల్ మీడియా అని అర్థం పెట్టుకొని చాలా మది చాలా రకాలుగా ప్రత్యర్థులపై ఆరోపణలు చేసేందుకు అడ్డదారిలో వినియోగించుకుంటున్నారు. సోషల్ మీడియా మంచి తోపాటు చెడును కూడా అందిస్తూ ఉండడంతో ప్రస్తుతం సోషల్ మీడియాలో వచ్చే పోస్టులు హద్దు మీరుతున్నాయి.



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రస్తుత ఆధునిక పరిస్థితుల్లో సోషల్ మీడియా పై చిన్న పెద్ద అందరు ఆధారపడుతూ జీవనం కొనసాగిస్తున్నారు. ఉదయం లేచినప్పటి నుండి రాత్రి వరకు చాలామంది సోషల్ మీడియాని నమ్ముకుని కేవలం కొనసాగిస్తున్నారు. అయితే సోషల్ మీడియాలో నిజంతోపాటు అబద్ధాలు కూడా జోరుగా ప్రచారం అవుతుండడంతో ప్రస్తుతం ఏది నిజం ఏది అబద్ధం అనేది తెలుసుకునే పరిస్థితుల్లో ప్రజల పడిపోయారు. ముఖ్యంగా కొంతమంది సోషల్ మీడియాని నమ్ముకుని కార్యకలాపాలు కొనసాగిస్తూ లాభపడుతుంటే, మరి కొందరు మాత్రం సోషల్ మీడియాని అడ్డం పెట్టుకొని తమ స్వార్థం కోసం అనేక వ్యవహారాల నడుపుతున్నారు. అయితే ప్రస్తుతం ప్రతి ఒక్కరి చేతిలో మొబైల్ ఉండడం, ఇంటర్నెట్ ఉండడంతో మనుషులు ఎదురుగా మాట్లాడుకోవడం కంటే సోషల్ మీడియాలో మాట్లాడుకోవడమే ఎక్కువైపోయింది. ప్రస్తుతం అన్ని శుభకార్యాలకు, అశుభ కార్యక్రమాలకు, తిండికి, బట్టకి, పెళ్లిళ్లకు, పేరంటాలకు, రాజకీయాలకు, ఇలా ఒకటి ఏమిటి ప్రపంచమే సోషల్ మీడియా మయం అయ్యి ఎక్కడ ఏమి జరిగిన క్షణాలలో మన ముందు ఉంటుంది. అయితే సోషల్ మీడియా వలన లాభాలతో పాటు అనేక నష్టాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా మిగతా 2లో

## రాయచోటి సబ్ జైలును తనిఖీ చేసిన బాబా ఫక్రుద్దీన్

**రాయచోటి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, డాక్టర్ సి.యామిని, అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారి సూచనల మేరకు గౌరవ సెక్రటరీ–కం–సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప ఎస్.బాబా ఫక్రుద్దీన్ రాయచోటి సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ ను విజిట్ చేయడం జరిగినది. రిజిస్టర్లను పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలియజేశారు, జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయము, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మిగతా 2లో





## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన చమర్తి

**-నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం,,**

**-రాజంపేట టిడిపి పార్లమెంటు ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**

**రాజంపేట, మేజర్ న్యూస్:** మంగళవారం రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బాధిత కుటుంబాలకు రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి మిగతా 2లో



## నేడు జిల్లాలో రాజ్యాంగ హత్య దినం (సంవిధాన్ హత్య దివస్) నిర్వహణ

**-జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**రాయచోటి, మేజర్ న్యూస్:**జూన్ 25 ను రాజ్యాంగ హత్య దినం (సంవిధాన్ హత్య దివస్)గా భారత ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఈనెల 25న రాజ్యాంగ హత్య దినంగా అన్నమయ్య జిల్లాలో జరుపుకుంటున్నట్లుగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 1975 జూన్ 25న ఎమర్జెన్సీ విధించిన నేపథ్యంలో భారత ప్రభుత్వం జూన్ 25ను రాజ్యాంగ హత్యాదినంగా ప్రకటించిందన్నారు. 2025 జూన్ 25 నాటికి దేశవ్యాప్తంగా ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు నిండిన సందర్భంగా రాజ్యాంగము మరియు దాని విలువలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లుగా పేర్కొన్నారు.





# ఇండస్ట్రియల్ ఎస్టేటులో అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోండి

## - మంత్రి,చైర్మన్లకు ఫిర్యాదు చేసిన బీవైఎస్ అధ్యక్షుడు పునీత్

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** నిబంధనలకు విరుద్ధంగా ఇండస్ట్రియల్ ఎస్టేటులో అక్రమ కట్టడాలు జరుగుతున్నాయని వీటిపై చర్యలు తీసుకోవాలంటూ బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షుడు పునీత్ రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్,ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజులను మంగళవారం కలిసి ఫిర్యాదు చేశారు.అనంతరం పునీత్ మాట్లాడుతూ కొంతమంది పరిశ్రమల కోసం స్థలాలు తీసుకుని అందులో వ్యాపార ప్రయోజనాల కోసం వినియోగిస్తున్నారని తెలిపారు.అలాగే బహుళ అంతస్తుల తోపాటు అందులో సెల్లార్లు నిర్మిస్తున్నారన్నారు.ఈ విషయమై పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదన్నారు.దీంతో తాము మంత్రి అలాగే ఏపీఐఐసి చైర్మన్ల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.ఇందుకు మంత్రి టీజీ భరత్ అనుకూలంగా స్పందించడం జరిగిందన్నారు.అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు.అలాగే ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు కూడా జోనల్ మేనేజరుకు ఫోన్ చేసి అక్రమ కట్టడాలతో క్షేత్రస్థాయిలో విచారణ జరిపి నివేదికను తయారుచేసి కమిషనరుకు పంపాలని ఆదేశించారన్నారు.నిర్మాణంలో ఉన్న అక్రమ కట్టడాలను అధికారులు వెంటనే ఆపాలని పునీత్ కోరారు.ఈ కార్యక్రమంలో బివైఎస్ నాయకులు హరికృష్ణ,నిజాం తదితరులు పాల్గొన్నారు.

# నేడు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జిల్లాకు రాక



**రాయచోటి,మేజర్ న్యూస్:** రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈనెల 24వ తేదీ మంగళవారం అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం, బోరెడ్డిగారిపల్లెలోని తమ నివాసానికి చేరుకుంటారని మంత్రివర్యుల కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. మంత్రివర్యులు 25, 26వ తేదీలలో రెండు రోజులు రాయచోటి నియోజకవర్గంలోని పలు మండలాలలో పర్యటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటారు. నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు అధికారులు, ప్రజలు ప్రతి ఒక్కరు ఈ అంశాన్ని గుర్తించాలన్నారు.

# తాగు పంటలపై రైతులకు అవగాహన

**రైల్వే కోడూర్,మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండల పరిధిలోని చియ్యవరం గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తుంధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు వరి, జోన్నా, ఇతర ప్రాధాన్య పంటల సాగు పద్ధతులు, సమయోచిత మందుల వాడకంపై వ్యవసాయ రైతులకు మండల వ్యవసాయ అధికారి సందీప్ తెలిపారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సందీప్ రైతుల పొలాల్లో వివరాలు అందిస్తూ, మేలు చేసే సాంకేతికతలను వివరించారు. పంటలలో వచ్చే దోమలు, తెగుళ్లు, పోషక లోపాలపై అవగాహన కల్పించారు తద్వారా సమయానికి చికిత్స తీసుకోవడం ద్వారా దిగుబడి పెరిగే అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారులు వీహెచ్ఏ రాజేష్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.








# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన చమర్తి



(మొదటి పేజీ తరువాయి)జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో చెక్కులు పంపిణీ చేయడం జరిగినది. చమర్తి మాట్లాడుతూ నిరుపేదలకు భరోసాగా మన ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని అలాగే ఒక కుటుంబంలో ఆరోగ్యం కోసం భారీగా ఖర్చు చేసి అప్పులపాలై అవస్థలు పడుతున్న అలాంటి బాధిత కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఒక వరం లాంటిదని ఆయన తెలిపారు. మంగళవారం ఆలూరు రాములమ్మ, 43,230 రూపాయలు చమర్తి జయ లక్ష్మమ్మ, 65,000 రూపాయలు కొండూరు సుభద్ర, 24,746 రూపాయలు దొడ్డిపల్లి మల్లికార్జున 18,000 రూపాయలు పూసల దేవి సుబ్బరాజు, 1,03,080 రూపాయలు సీఎం సహాయనిది చెక్కులను బాధిత కుటుంబాలకు అందించడం జరిగినది. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ చికిత్స కోసం అప్పులు చేసి ఇబ్బందులు పడుతున్నామని అలాంటిది మాకు ప్రభుత్వం తరపున మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మన రాజంపేట పార్లమెంట్ ఇన్చార్జి చమర్తి జగన్ మోహన్ రాజుకి ధన్యవాదాలు తెలపడం జరిగినది.ఈ కార్యక్రమంలో రాజంపేట టిడిపి అధ్యక్షుడు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు, కొండ శీను, పోలీ చెరువు ప్రెసిడెంట్ నాగినేని నాగేశ్వర్ నాయుడు,రాంనగర్ నరసింహ, మేక నరసింహులు, శ్రీహరి, నాగేంద్ర, ఆనంద్, పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.



# రాయచోటి సబ్ జైలును తనిఖీ చేసిన బాబా ఫక్రుద్దీన్

(మొదటి పేజీ తరువాయి)సిస్టము, ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు, ఉచిత న్యాయ సహాయమును సద్వినియోగం చేసుకోవాలి అన్నారు, అనంతరం జైలు పరిసరాలను, రిజిస్టర్ లను పరిశీలించి తగు సూచనలను సలహాలను ఇవ్వడం జరిగినది. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది. ఏవైనా సమస్యలుంటే రాయచోటి మండల న్యాయ సేవా సమితిని మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడపను సంప్రదించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమములో రాయచోటి సబ్ జైలు సూపర్డెంట్, ప్యానల్ న్యాయవాది మరియు ఖైదీలు పాల్గొన్నారు.

# హద్దు మీరుతున్న సోషల్ మీడియా,,,

(మొదటి పేజీ తరువాయి)సోషల్ మీడియా ను అడ్డం పెట్టుకొని అనేకమంది ఆకతాయిలు చేసే చేష్టల వల్ల చాలామంది ప్రాణాలు కోల్పోవడంతో పాటు, సమాజంలో ఇబ్బందులు ఎదుర్కొన్న అందరు పాల్గొన్నారు. అయితే ఇటీవల కాలంలో సోషల్ మీడియాలో వస్తున్న పోస్టులు కానీ, దృశ్యాలు కానీ హద్దు మీరుతున్నట్టు కనిపిస్తున్నాయి.

**సోషల్ మీడియానే నే కొందరికి జీవనాధారం**

సోషల్ మీడియా వలన అనేకమంది జీవనాధారం పొందుతున్నారు. ఎలాగంటే వివిధ సోషల్ మీడియా యాప్లను వినియోగించుకుని వీడియోలు ద్వారానో, చాటింగ్ ల ద్వారానో లేక వివిధ కంపెనీలు, రాజకీయ పార్టీలకు పనిచేస్తూ నెలకు అంతో ఇంతో ఆదాయాన్ని మాత్రం చాలామంది పొందుతున్నారు. అయితే ఇటీవల కాలంలో సోషల్ మీడియా హద్దు మీరుతూ అనేకమంది వ్యక్తిగత జీవితాలలోనూ, కుటుంబాలలోను చిచ్చు పెట్టేలా కనిపిస్తూ సోషల్ మీడియాకి ఎటువంటి నియమ నిబంధనలు లేకపోవడంతో హద్దు మీరుతూ అరాచకం దిశగా పయనిస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**సోషల్ మీడియాకు బానిసలుగా మారుతున్న వ్యవస్థ**

రోజురోజుకి సోషల్ మీడియాకి బానిసలుగా వ్యవస్థ మారిపోతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే ఉదయం లేచినప్పటి నుండి సాయంత్రం వరకు అది నిజమా అబద్ధమా అనే తేడా లేకుండా సోషల్ మీడియాలో వచ్చే అనేక పోస్టులను ఫార్వర్డ్ చేస్తూ కొందరు చిన్నగా ఆనందం పొందుతుంటే, మరికొందరు తమ స్వార్థం కోసం సోషల్ మీడియాని అడ్డం పెట్టుకొని అనేక అరాచకాలను కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం సోషల్ మీడియా యుగం నడుపుతుండడంతో హద్దు మీరుతున్న సోషల్ మీడియా దెబ్బకి ఏది నిజం ఏది అబద్ధం అని తెలుసుకునే లోపే అనేక అనర్థాలు జరిగే అవకాశం మెండుగా ఉంది. మరి చూడాలి భవిష్యత్తులో సోషల్ మీడియాతో బాగుపడేది ఎవరు,,, బానిసలు అయ్యేది ఎవరో,,

# పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు కమిటీలలో చోటు

## - మండల టిడిపి,పరిశీలికులు పులేల రమేష్ బాబు

**సిద్ధవటం, మేజర్న్యూస్:** గత వైసిపి పాలన నుండి టిడిపి పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు నూతనంగా నియమించబోయే మండల,, గ్రామస్థాయి, బూత్ కమిటీ నియామకల్లో న్యాయం చేస్తామని మండల టిడిపి పరిశీలికుడు పులేల రమేష్ బాబు తెలిపారు మండలంలోని బాకరాపేట గ్రామం, టిడిపి నేత కాడే చెంచయ్య నాయుడు స్వగృహంలో మంగళవారం టిడిపి కార్యకర్తల సమావేశంలో పరిశీలికుడు రమేష్ బాబు మాట్లాడుతూ టిడిపి పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు మండల, గ్రామస్థాయి బూత్ కమిటీ నియామకల్లో న్యాయం చేస్తామని గత వైసిపి ప్రభుత్వం లో ప్రతిపక్ష హెూదాలో ఉన్న మన పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు న్యాయం చేస్తాం తప్ప పార్టీ అధికారంలోకి వచ్చాక చేరిన వారికి కమిటీలో చోటు లభించదని తెలిపారు మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జిలు బూత్ కమిటీ కన్వీనర్లు గ్రామస్థాయి కమిటీ నందు, బాదుడే బాదుడు, ఇదేమి కర్మ, విద్యుత్ పెంపు గ్యాస్ ధరల పెంపు, తదితర కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలకు పార్టీ కోసం కష్టపడేవారికి న్యాయం చేస్తావని వైసిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పై తప్పుడు కేసులు పెట్టి 53 రోజులు జైల్లో పెట్టారని, ఆయన విడుదల కోసం కష్టపడ్డ కార్యకర్తలకు గుర్తించి న్యాయం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కమిటీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య, టిడిపి నేత చెంచయ్య నాయుడు, పార్లమెంట్ బిసి ఉపాధ్యక్షులు,, రాజ, శేఖర్ పార్లమెంట్ కార్యదర్శి నాగ మునిరెడ్డితెలుగు యువత అధికార ప్రతినిధి ప్రసాదు,యువ నాయకులు దారపునేని రాజా నాయుడు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మాజీ డైరెక్టర్ మల్లు వెంకటసుబ్బారెడ్డి, గ్రామ కమిటీ సభ్యుడు పల్లె సుబ్బరాయుడు, జ్యోతి సుబ్బారెడ్డి తదితర కార్యకర్తలు పాల్గొని పరిశీలకుడికి ఘనంగా సత్కరించారు.

# పాలిటెక్నిక్ సెమిస్టర్ పరీక్ష ఫలితాల్లో శ్రీసాయి కళాశాల విద్యార్థుల విజయకేతనం





**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ద్వితీయ సంవత్సరం నాలుగవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో విద్యార్థినీ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచి అత్యధిక ఉత్తీర్ణత సాధించారని శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం నుండి ఎం. హరిణి 98%తో మొదటి ర్యాంకు, వై కార్తీక్ మరియు పి.సన 96%తో రెండో ర్యాంకు, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం నుండి ఎన్. ఇరగమ్మ 95%తో మొదటి ర్యాంకు, ప్రవీణ్ కుమార్ 91.3%తో రెండవ ర్యాంకు, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం నుండి బి. సుమంత్ నాయక్ 83.7%తో మొదటి ర్యాంకు, జి, వేణు వర్ధన్ 81.6%తో రెండవ ర్యాంకు, సివిల్ ఇంజనీరింగ్ విభాగం నుండి బి. యశోద 84.5%తో మొదటి ర్యాంకు, బి వెంకట శివమ్మ 77%తో రెండవ ర్యాంకు సాధించినట్లు తెలియ జేశారు. .ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ విద్యార్థులను మరియు ఫలితాల సాధనలో భాగమైన అధ్యాపకులను అభినందిస్తూ, ,ప్రతి ఒక్కరికి ఉద్యోగ ఉపాధి భరోసా కల్పించడానికి మౌలిక వసతులు కల్పిస్తున్నామని వివరించారు. వీరిని ఆదర్శంగా తీసుకుని మిగిలిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని అంకితభావంతో కృషి చేయాలని, క్రమశిక్షణతో ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకట రమణ పాలిటెక్నిక్ ఇంచార్జ్ వి. ప్రతాపరావు వివిధ విభాగాల అధిపతులు మరియు అధ్యాపకులు అభినందించారు.



## మాజీ సీఎంకి ఘనస్వాగతం పలికిన కూటమినేతలు

### - శాలువాతో ఘనంగా సన్మానించిన హజ్ కమిటీ సభ్యుడు పఠాన్ ఖాదర్ ఖాన్

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి,బిజెపి జాతీయ నేత నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పీలేరు నియోజకవర్గం నగిరిపల్లికి వస్తున్న సందర్భంగా మదనపల్లె సమీపంలో కర్నాటక సరిహద్దులో బిజెపి,టిడిపి,జనసేన పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు.రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు పఠాన్ ఖాదర్ ఖాన్ కర్ణాటక సరిహద్దులో మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలుసుకుని స్వాగతం పలికారు.అదేవిధంగా బీజేపీ నాయకులు వరదా రెడ్డి నారద రెడ్డి,భువనేశ్వరి సత్య,యువనాయకుడు శ్రీకాంత్ సైతం మాజీ ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు ఈ సందర్భంలో మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి పూలబోకేలు అందించి,దుశ్శాలువతో సన్మానించారు.పఠాన్ ఖాదర్ ఖాన్ రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులుగా నియమించిన సందర్భంగా కిరణ్ కుమార్ రెడ్డి అభినందించి,శుభాకాంక్షలు తెలియజేశారు.జూలై 1న తన పుట్టినరోజు,నూతన గృహప్రవేశం సందర్భంగా పఠాన్ ఖాదర్ ఖాన్ ఖచ్చితంగా విచ్చేయాలని కిరణ్ కుమార్ రెడ్డిని ప్రత్యేకంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలు,ప్రజాభిప్రాయంపైన చర్చించారు.

## ఇండియన్ బ్యాంక్ మహిళా సంఘాలకు అండ



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలంలోని మహిళా సంఘాలకు రుణాల పంపిణీలో ఇండియన్ బ్యాంక్ అండగా నిలుస్తుందని ఇండియన్ బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ హామీ ఇచ్చారు. మంగళవారం ఐకెపి కార్యాలయంలో ఏపీఎం గంగాధర్ తో కలిసి పలు మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాల డాక్యుమెంటేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలతో మాట్లాడుతూ సభ్యులు రుణాలు పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఏపీఎం గంగాధర్ మాట్లాడుతూ ప్రతి సంఘ సభ్యురాలు తీసుకున్న రుణాన్ని సద్వినియోగం చేసుకొని పాడియావులు, గొర్రెలు, చిన్న వ్యాపారాలు చేసుకుని తిరిగి సకాలంలో రుణాలు చెల్లించి బ్యాంకు అభివృద్ధికి సహకరించాలన్నారు. వీరి వెంట సిసిలు రమణ, కత్తి నరసింహులు, ఆదిలక్ష్మి మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్టలో ఘోర రోడ్డు ప్రమాదం,,,

### -స్పృహ కోల్పోయిన సంపత్




**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** తిరుపతి నుండి మంత్రాలయం వెళ్తున్న ఏపీ40B 06680 నెంబరు గల మోటార్ బైక్ నందు సంపత్ మరియు అతని ఫ్రెండు వెళ్తుండగా అటువైపు నుండి A P4080 6680 నెంబర్ గల మోటార్ బైక్ అకస్మాత్తుగా నడి రోడ్డు మీదికి రావడంతో మంత్రాలయం వైపు వెళ్తున్న సంపత్ అతని ఫ్రెండు ఎదురుగా వచ్చే బైక్ ను ఢీకొనడంతో గాయా లు బలంగా తగిలాయిఅతని ఫ్రెండు తలకు బలంగా గాయం కావడంతో అక్కడే స్పృహ కోల్పోయాడు వెంటనే జనం చుట్టుముట్టారు 108 కి ఫోన్ చేయగా వెంబడే 108 రావడంతో చికిత్స కోసం రిమ్స్కు తరలించారు అడ్డుగా వచ్చిన మోటార్ బైక్ సోదరుడు అక్కడే తన మోటార్ బైక్ ను వదిలేసి పారిపోయాడు.

## ట్రిపుల్ ఐటీకి ఎంపికైన వివేకానంద హైస్కూల్ విద్యార్థుల

### - ప్రధానోపాధ్యాయులు రాజేంద్ర బాబు హర్షం




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పదోతరగతి – 2025 ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఇంటర్మీడియట్ ప్లస్ ఇంజనీరింగులో నాణ్యమైన విద్యా కేంద్రాలుగా ప్రఖ్యాతి గడించిన ట్రిపుల్ ఐటీకి మాయాబజారులోని వివేకానంద మున్సిపల్ హైస్కూల్ నుండి మొదటి దశలో ఇద్దరు విద్యార్థులు ఎంపిక కావడం గర్వకారణమని ప్రధానోపాధ్యాయులు రాజేంద్ర బాబు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ మా పాఠశాల నుండి హర్షవర్ధన్,పురుం కృత్తికలు ఎంపిక కావడం జరిగింది.వీరు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో 575,573 మార్కులు సాధించడం జరిగిందన్నారు.వీరిని అలాగే వీరికి బోధించిన ఉపాధ్యాయులను అభినందించారు.భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

## 9 గ్రామాల్లో ఏకగ్రీవంగా గ్రామాధ్యక్షులు



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలోని 9 గ్రామ కమిటీలు ఏర్పాటుకై టీడీపీ నిర్ణయం తీసుకున్న తరుణంలో తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రరెడ్డి ఆదేశాల మేరకు ములకలచెరువు మండల పరిశీలకులు సుబ్రమణ్యం రాజు ఆధ్వర్యంలో సోంపల్లి కే మునుస్వామి, కోనేటివారిపల్లి ఎం రామ్మూర్తి, పెద్దపాళ్యం ఎస్ రెడ్డప్ప, కాలవపల్లి ఇమామ్ కాసిం, చౌడసముద్రం ప్రభాకర, వేపూరికోట కే అశోక్ కుమార్, మద్దినాయునిపల్లి రమణారెడ్డి, దేవలచెరువు సి శివారెడ్డి గ్రామాలలో ఆయా గ్రామ ప్రజలు మరియు గ్రామ నాయకులు, టీడీపీ కార్యకర్తల సమక్షంలో కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కమిటీ సమావే శంలో మండలానికి చెందిన నాయకులు గుత్తికొండ త్యాగరాజు, ఎర్రగుడి సురేష్, కేవీ రమణ, మూగి రవిచంద్ర, రెడ్డెప్ప, గొల్లపల్లి శీనా, చౌడిశెట్టి రమణమూర్తి, ఎం. శ్రీనివాసులు రెడ్డి, ఎం. ఆదిశేషా రెడ్డి,సి. గణేష్,గొల్లపల్లి రవి,అశోక్ కుమార్, కె. లక్ష్మన్న, ఎం. భాస్కర్ రెడ్డి, పిడుగు రెడ్డెప్ప, కె. చలపతి, ఎగవింటి శంకర,బి. గురునాథ్ రెడ్డి,కె. మల్లికార్జున, ధనశేఖర, ఓబుళప్ప, బి. నరసింహారెడ్డి, గంజి రెడ్డెప్ప, ఎం. బాలాజి, కె. రమేష్, లక్ష్మ నరసప్ప, బి. కృష్ణారెడ్డి, కె. వెంకటాద్రి, మరియు టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోకు ఘనంగా వీడ్కోలు..

### -తంబళ్లపల్లె ఇన్చార్జి ఎంపీడీవోగా థామస్ రాజా...

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె ఎంపీడీవోగా పనిచేస్తున్న ఉపేందర్ రెడ్డి కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల మండలానికి బదిలీ అయ్యారు. ఈ విషయమై మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయనకు టిడిపి నాయకులు ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.తంబళ్లపల్లె మండల ఇంచార్జ్ ఎంపీడీవో గా ఏవో థామస్ రాజా మంగళవారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ప్రస్తుత ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి ఆయనకు బాధ్యతలు అప్పగించి మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు. థామస్ రాజా మాట్లాడుతూ తంబళ్లపల్లె మండల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్యాలయ సిబ్బంది తోబాటు అధికార పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు. థామస్ రాజాను ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి తో పాటు కార్యాలయ సిబ్బంది ఘనంగా సత్కరించి స్వాగతించారు. ఐకెపి ఏపిఎం గంగాధర్, ఏపీవో అంజనప్ప ల ఆధ్వర్యంలో వారి సిబ్బంది బదిలీ ఎండిఓ ఉపేందర్ రెడ్డి, ఇంచార్జి ఎంపీడీవో థామస్ రాజాలను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ నాయక్, టైపిస్ట్ సురేంద్ర, జూనియర్ అసిస్టెంట్ విజయ్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, ఐకెపి మహిళా సంఘ సభ్యులు, కార్యాలయ సిబ్బంది ఖయ్యూం, సౌమ్య, ఫామీద, కార్యాలయ సిబ్బంది,మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, సిద్ధమ్మ ఆధ్వర్యంలో పూలమాలలు, దుశ్శాలవులతో ఘనంగా సన్మానించి కేవలం ఎనిమిది మాసాలలో మండల అభివృద్ధిలో ఉపేందర్ రెడ్డి చేసిన సేవలు మరువరానివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏవో థామస్ రాజా, క్లస్టర్ ఇంచార్జ్ కాలా నారాయణ, బిసి నాయకుడు కన్నెమడుగు బాబు, ఎర్రసానిపల్లి రామచంద్రారెడ్డి, సుధాకర్, బాలరాజు, జనసేన నరసింహులు, తాతి రెడ్డి, మాజీ సర్పంచ్ సుధాకర, రామకృష్ణ, రాము, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# మామిడి రైతులకు 4 రూపాయలు చాలుతాయా ?



### అసంతృప్తితో మామిడి రైతులు

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్** : రైల్వే కోడూరు నియోజకవర్గంలోని మామిడి రైతులుకు ప్రభుత్వం ప్రకటించిన 4 రూపాయల పారితోషకంతో రైతులకు సరిపోతుందా అని, దాంతో మేము గట్టెక్కగలమా అని ఒకింత ఆలోచనలలో పడ్డారు. ముఖ్యంగా గత వారం రోజులు క్రితం అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ,జాయింట్ కలెక్టర్ రాజేంద్రన్ వచ్చి సంబంధిత మామిడి రైతులతో ఇష్టా గోష్టి కార్యక్రమాన్ని నిర్వహించిన విషయం తెలిసిందే . ఈ సందర్భంగా కోడూరు ప్రాంతం పాడిపంటలకు ప్రసిద్ధి చెందినది అని రైల్వే కోడూరు నియోజకవర్గంలో మామిడి రైతులు కాయ కష్టంతో పనిచేసే చివరికి పంట అమ్ముకునే సమయంలో ఒక్కసారిగా రేట్లు లేకపోవడంతో రైతులు ఒకింత ఆందోళనలకు భయభ్రాంతులకు లోనయ్యారు.మామిడి పంట మొదటి నుండి ప్రారంభించిన సందర్భం నుండి అప్పులు తెచ్చి పెట్టి క్రిమిసంహారక మందుల వాడి ఏదో ఒక రూపంలో సొమ్ము చేసుకోవాలనే ఉద్దేశంతో ఉన్న రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడంతో మామిడి రైతులు పూర్తిగా పంటపై వచ్చే లాభాన్ని ఆశించకుండానే నష్టాలు వచ్చాయని ఆందోళనలకు గురి అయ్యారు. ఈ రైల్వే కోడూరు ప్రాంతంలో కేజీ రెండు, మూడు రూపాయలు అవడంతో అయితే జిల్లా సర్వోన్నత అధికారులు కేజీకి 4 రూపాయలు చొప్పున తోతాపురికి ధర కేటాయించడంతో గుడ్డి కన్నా మెల్ల అన్న చందంగా ఉంటుందన్న ఒకింత మెరుగుగా ఉంటుందని, పండించిన పంటకు పూర్తిస్థాయిలో లేకపోవడం లాభాలు లేక పోవడం వల్ల అత్యంత ధయనీయమైన స్థితిలో రైతులు పడిపోయారు. వ్యవసాయ రైతులు పూర్తిస్థాయిలో మామిడి పంటపై పెట్టుకున్న పెద్ద పెద్ద ఆశలు అప్పులతోనే నిరాశ చెందారు. కొంతమంది కోడూరు ప్రాంతాల నుండి మామిడి రైతులు కాపాడు కోవాలని ట్రాక్టర్ల కు మామిడికాయలను కోసుకొని మార్కెట్ కి వచ్చి సంబంధిత పంటకు ధరలు లేకపోవడంతో ప్రక్కనే ఉన్న చెత్త కుండీలలో పంటను పారవేయడం జరుగుతోందని ఇక్కడ రైతులు కొంతమంది బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ముఖ్యంగా కోడూరు ప్రాంతంలోమామిడిరైతులుకోటిఆశలతోఉన్న సందర్భంలో ఒక్కసారిగా పండించిన మామిడి పంటకు ధర లేకపోవడంతో అప్పులే మిగిలి పోయాయిఅనిఆందోళనచెందుతున్నారు.ఇప్పటికైనామామిడిని ఎగుమతిచేస్తున్నవ్యాపారస్తులుమామిడిపంటరైతులనుఆదుకోవాల్సిన అవసరంఎంతైనాఉంది.కొంతమందిరైతులు గ్రామీణ ప్రాంతాలలో మామిడి పంటనుతోటలోనేవదిలేసి పూర్తిస్థాయిలో దిగాలుగా గుర్రై పోతున్నారు.



# ఎమ్మెల్యే ఆదేశాలతో కదిలిన అధికార యంత్రాంగం

### – ఆధార్ కార్డులు లేని మొరవపల్లి గ్రామం సందర్శన

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి ఎమ్మెల్యే నిర్వహించిన ప్రజా దర్బారులో బసినికొండకు చెందిన తెలుగుదేశం నాయకులు సీతక యుగంధర్ చొరవతో ఇప్పటి వరకు ఆధార్ కార్డులు పొందని మొరవపల్లికి చెందిన 27 కుటుంబాల వారు ఆధార్ కార్డు లేని విషయాన్ని ఎమ్మెల్యే షాజహాన్ బాషా దృష్టికి తీసుకు వచ్చారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఎంపీడీవో,తహసిల్దార్లకు మొరవపల్లి గ్రామస్తులకు ఆధార్ కార్డులతోపాటు సంక్షేమ పథకాలు అందేలా చూడాలని ఆదేశించారు.దీనిపై స్పందించిన మండల అధికారులు మంగళవారం మొరవపల్లి గ్రామాన్ని సందర్శించి,ఇప్పటివరకు ఆధార్ కార్డులు పొందని కుటుంబాలను గుర్తించి,27 కుటుంబాలు నివాస ముంటున్న మొరవపల్లెలో 20 ఇళ్లకు పైగా విద్యుత్తుకనెక్షన్‌లేవని,40మంది చిన్నారులు విద్యాభ్యాసానికి దూరంగా ఉన్నారని,తల్లికి వందనం అంద లేదని,ప్రభుత్వం నుండి పక్కా గృహాలు మంజూరు కాలేదని,మదనపల్లి పట్టణానికి మూడు కిలో మీటర్ల దూరంలో ఉన్న మొరవపల్లె ప్రజలు అనాగరికంగా దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్న విషయం వెలుగులోకి వచ్చినట్లు తెలుగు దేశంపార్టీనాయకులుమీడియా కు వెల్లడించారు.గత వైసిపి నాయకుల పాలనలో సంక్షేమ అభివృద్ధికి ఆమడదూరంలో జీవనం సాగిస్తున్న మొరవపల్లి గ్రామస్తుల తీరే నిదర్శనమని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాజ్ మస్రూర్,వీఆర్వో మహేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి,ఐసిడిఎస్,ఆరోగ్యశాఖ సిబ్బంది సచివాలయ ఉద్యోగులు,తెలుగుదేశంపార్టీనాయకులుకార్తీక్,బొగ్గుల నరసింహులు, బొగ్గుల దుర్గా,మునీంద్ర,రమేష్,కిషోర్,శివ,అభిలు పాల్గొన్నారు.



# యువత పోరు చేసే అర్హత వైకాపాకు లేదు

### టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్

**రాజంపేట,మేజర్‌న్యూస్ :** యువతను అన్ని విధాల దగా చేసిన వైయస్సార్ కాంగ్రెస్ వైకాపా పార్టీ యువత సమస్యలపై పోరు చేసే అర్హత కోల్పోయిందని టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్ తెలియజేశారు. మంగళవారం నాడు పత్రికా ప్రకటన ద్వారా ఆయన మాట్లాడుతూ 2018 లో ఆరు లక్షల మందికి "నిరుద్యోగ భృతి" ఇస్తే వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒక్క కలం పోటుతో రద్దు చేసిన జగన్,ఈరోజు నిరుద్యోగ భృతి ఇంకా ఇవ్వలేదని వైకాపా ధర్నా అట...! వైసిపి మీరు ఉన్నప్పుడు ఏమి చేశారు? ఎందుకు ఇవ్వలేదు.వైకాపా ప్రభుత్వంలో ఒక్క టీచర్ ఉద్యోగం కూడా ఇవ్వకుండా,మేము వచ్చి 17వేల టీచర్ ఉద్యోగాలు ఇస్తుంటే కొన్ని లక్షల ప్రైవేటు ఉద్యోగాలు వస్తుంటే... ధర్నా చేస్తుంటే అర్థమేమిటని పోలి శివకుమార్ వైకాపా పార్టీని ప్రశ్నించారు. అదేవిధంగా వైకాపాప్రభుత్వంచివరిసంవత్సరంలో ఇంజనీరింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా 3400 కోట్లు బకాయిలు పెట్టేసివెళ్లిపోయినవాళ్ళు,నేడుఫీజు రీయింబర్స్మెంట్ కోసం ధర్నాలు చేస్తారట, వీళ్లు చేసినబకాయిలుటిడిపిప్రభుత్వం తీరుస్తుందన్న విషయం మర్చి పోయినట్టు వ్యవహరిస్తున్నారు. అదేవిధంగా వైకాపా మీరు ఉన్నప్పుడు ఏం చేశారు , ఎందుకివ్వ లేదు,



అప్పుడేమీచేయకుండాఇప్పుడుధర్నాలు ఏంటి...?ప్రజలుఒకసారి ఆలోచించాలి ధర్నాలు గురించిఅనిపోలీ శివకుమార్ తెలియజేశారు.

# విద్యతో పాటు క్రమశిక్షణ పెంపొందించుకోవాలి

### విజన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యాసామగ్రి పంపిణీ



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** రాజంపేటలోని మందరం కొత్త ఇండ్లు ఎంపీపీ పాఠశాల నందు విజన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులు విద్యార్థులకు విద్యాసామగ్రి పుస్తకాలు పెన్నులు పెన్సిల్లు రబ్బర్లు తాగునీటి బాటిల్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విజన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ పిల్లలకు జ్ఞానంతో పాటు చిన్నతనం నుండి క్రమశిక్షణ (క్యారెక్టర్) అలవర్చుకోవాలని అది పాఠశాల స్థాయిలోనే ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పిల్లలకు నేర్పించినప్పుడే సమాజంలో వారు మంచి పౌరులుగా తీర్చి దిగుతారని, అలాగే ప్రతి విద్యార్థిని విద్యార్థి కూడా తల్లి తండ్రి గురువు దైవం పాటించాలని వారు తెలిపారు. విజన్స్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి షేక్ అబ్దుల్లా మాట్లాడుతూ పిల్లల విద్యా సామగ్రిని చక్కగా వినియోగించుకొని బాగా చదివి ఉన్నత స్థితికి ఎదిగి తిరిగి సమాజానికి సేవ చేయాలనివారుతెలిపారు.ఈకార్యక్రమంలో విజన్ స్వచ్ఛందసంస్థఉపాధ్యక్షులు పట్టు పోగుల ఆదినారాయణపాఠశాల ప్రధానోపాధ్యాయులుసుబ్బారెడ్డిఉపాధ్యాయుడు చంద్రశేఖర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విత్తన వేరుసెనగ కాయలు పంపిణీ చేసిన నాయకులు



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని మద్దినాయనిపల్లి గ్రామపంచాయతీలో మంగళవారం రైతులకు ప్రభుత్వం రాయితీ పై అందించిన వేరుసెనగ విత్తన కాయలు పంపిణీ ప్రశాంతంగా నిర్వహించారు. తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయ చంద్రారెడ్డిఆదేశాలమేరకు వేరుశెనక్కాయలు పంపిణీ కార్యక్రమాలను తెలుగుదేశం పార్టీ నాయకులు విత్తన కాయలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపుతో సీజన్‌ప్రారంభంలోరైతులకు రాయితీ వేరుశనగవిత్తనకాయలను అందించడం అభినందనీయమన్నారు.రైతులువీటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా లాభ పడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ వెంకటేష్ మరియు కూటమి నాయకులు మాజీ సర్పంచ్ మస్తాన్ రెడ్డి, మంగరాజు, రమణారెడ్డి, చెన్నకేశవులు నాయుడు, పి శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 27 నుండి హార్డ్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్

**నందలూరు మేజర్‌న్యూస్:** ఈ నెల 26 నుండి నందలూరు మండలం లోని జిల్లా పరిషత్ క్రీడా మైదానం నందు ఎ. సి. ఎల్. ఆధ్వర్యంలో హార్డ్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని ఆర్గనైజర్ హరి తెలిపారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా రావాలని మండల పరిషత్ అధ్యక్షుడు మేడా విజయ భాస్కర్ రెడ్డి నీ ఆహ్వానించడం జరిగింది. ఇందులో మంటపం పల్లి, గుంతికాడ పల్లి, చింతరాచ పల్లి, అకేపాడు, మందపల్లి, గుండ్లూర్, హాస్తవరం,బోయనపల్లి,తాళ్ళపాక, నందలూరు వాసులకు మాత్రమే అనుమతి ఉంటుందని అన్నారు. ఈ టోర్నమెంట్ కు మొదటి బహుమతిజనాబ్ ఎస్. టీ. ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ఆర్గనైజర్ కరిమల్లా ఖాన్(కల్లిం), రెండవ బహుమతి ఒరాకిల్ సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గ్రూప్ బెంగళూర్ వారు అందించారు అని తెలిపారు. టోర్నమెంట్ లో పాల్గొన్న దలిచిన టీం 26 తేదీ సాయంకాలం లోగా తమ పేర్లనునమోదుచేసుకోవాలనిఅన్నారు. కార్యక్రమంలో ఆర్గనైజర్ కమిటీ పాల్గొన్నారు.



## మంత్రి సత్య కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన జబ్బల శ్రీనివాసులు

– ధర్మవరంలో జరిగే కురుబ యువగర్జనకు విచ్చేయాలని ఆహ్వానం



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** విజయవాడ సెక్రటేరియట్ నందు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ వైద్యవిద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ని మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ,కురుమ,కురువ సంఘం అధ్యక్షులు, షెపర్డ్ ఇండియా ఇంటర్నేషనల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మరియు దక్షణ భారతదేశ ఓబీసీ అధ్యక్షులు,బిజెపి నాయకులు జబ్బల శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జబ్బల శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ ఏడాది ఆగస్టు నెలలో సత్య సాయి జిల్లా ధర్మవరం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ,కురువ,కురుమ సంఘం మరియు సత్యసాయి జిల్లా కురుబ యువత సంఘం సంయుక్తంగా నిర్వహించబోవు కురుబయువగర్జన కార్యక్రమాల విషయాలపై చర్చించడంజరిగిందన్నారు. ఈ యువగర్జనకు హాజరు కావాలని మంత్రిని ఆహ్వానించడం జరిగిందన్నారు. ఈ సమా వేశానికి మంత్రి, ఎంపీలు,ఎమ్మెల్యేలు మాజీ మంత్రులు, కురుబ కుల పెద్దలు,అందరూ హాజరవుతారని తెలియజేయడం జరిగిందన్నారు. దీనికి మంత్రిసానుకూలంగాస్పందించి కార్యక్రమాలను విజయవంతం చేయాలని ప్రోత్సహించారన్నారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకురబ సంఘం ట్రెజరర్ చిరుతల విఠల్ గౌడ్,ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రకురబయువత అధ్యక్షులు కాటమయ్య ,సత్యసాయి జిల్లా కురుబ యువత అధ్యక్షులు అనిల్ గౌడ్ పాల్గొనారు.

## సొంత మండలాల్లో విధులకు అవకాశం కల్పించాలి

– ఎంపిడిఓకు సచివాలయం ఉద్యోగుల వినతి




**కురబలకోట,మేజర్‌న్యూస్ :** సొంత మండలాల్లో విధులకు నిర్వహించే అవకాశం కల్పించాలని కోరుతూ కురబలకోట మండల కేంద్రంలో మంగళవారం సచివాలయం ఉద్యోగులు నిరసనలు తెలిపారు. నిరసనల అనంతరం ఎంపీడీఓ గంగయ్యకి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా గ్రామ,వార్డ్ సచివాలయం ఎంప్లాయిస్ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గుడి నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం సచివాలయం ఉద్యోగుల బదిలీలు,రేషనలైజషన్ కోసం జీవో నెంబర్ – 5ను విడుదల చేసిందన్నారు. ఈ జీవో ప్రకారం సచివాలయం ఉద్యోగులుకు సొంత మండలంలో పోస్టింగ్స్ ఇవ్వకూడదు నిబంధన పెట్టారని,దీని ప్రకారం తక్కువ జీతాలు వస్తున్నా సచివాలయం ఉద్యోగలకు చాలా ఇబ్బందిగా మారిందని తెలిపారు. మా కుటుంబాలకు ఆర్థికంగా ఇబ్బందిగా మారుతుందని తెలిపారు. కావున వెంటనే ఈ జీవోను రద్దు చేసి స్వంత మండలంలోనే పోస్టింగ్స్ ఇవ్వాలని కోరారు. రేషనలైజషన్ తరువాత మిగులు ఉద్యోగులను ఎక్కడ నియమిస్తారో స్పష్టత లేక ఉద్యోగులు భయందోళనకు గుంవుతున్నాని తెలిపారు. దీనిపైన స్పష్టత ఇవ్వాలని కోరారు. రేషనలైజషన్ చేసిన తరువాతనే బదిలీలు చేపట్టాలని కోరారు. లేకపోతె సీనియరిటీ గల ఉద్యోగులు నష్టపోతారని తెలిపారు. 5 సంవత్సరాలు సర్వీస్ పూర్తి అవుతున్నా ఇంత వరకు జాబ్ చార్ట్ లేదని,ఏ ఉద్యోగి ఏమి పని చేయాలో తెలియక సతమతం అవుతున్నారన్నారు. వెంటనే జాబ్ చార్ట్ ప్రటించాలనికోరారు. ప్రమోషన్‌ఛానల్ కల్పించిన తరువాతనే బదిలీలు చేయాలని కోరారు. జాయినింగ్ తేదిని పరిగణలోకి తీసుకోని రెండు నొషనల్ ఇంక్రిమె ంట్స్ ఇవ్వాలని తెలిపారు. 9 నెలలు ఆలస్యంగా ప్రోబేషన్ ప్రకటించినందుకు అ కాలానికి ఆరియర్స్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వేణు,జేఏసీ నాయకులు గణేష్,మదన్ మోహన్ రెడ్డి, ఆనంద,రేణుక,శ్రీవాణి,రమేష్ రెడ్డి,రాజేష్ మరియు అధిక సంఖ్యలో సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## శివాలయం పునర్నిర్మాణానికి అడ్డంకులు సృష్టిస్తున్నారు

– తహసిల్దారుకు బసినికొండ వాసుల విజ్ఞప్తి



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** పురాతన శివాలయాన్ని పునర్నిర్మిస్తుంటే కొందరు ఉద్దేశ్యపూర్వకంగానే అడ్డంకులు సృష్టిస్తున్నారని మదనపల్లె తహసిల్దార్ కిషోర్ కుమార్ రెడ్డికి బసినికొండ వాసులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బసినికొండ కస్బా,నిమ్మనపల్లె రోడ్డులో 100 ఏళ్ల క్రితం శివాలయం నిర్మించిన పురాతన శివాలయంలో నిత్యం పూజలు నిర్వహిం చుకుంటున్నామని గ్రామస్తులంతా ఆలయం పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. అయితే గుడికి ఉత్తరం వైపు జాగా కొనుగోలు చేసిన వారు కాలువ మీద,ప్రభుత్వ స్థలంలో నిర్మిస్తున్నారని అధికారులకు కోర్టు ద్వారా నోటీసులు పంపించి ఇబ్బంది పెడుతున్నారన్నారు. అయితే గతంలో ప్రభుత్వ స్థలంలోనే రోడ్డుకి ఇబ్బంది లేకుండా నిర్మించుకుంటున్నామన్నారు. సదరు వ్యక్తి ఆలయం స్థలం,ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నాడని ఆరోపించారు. ఆలయం నిర్మాణంతోఆలయ పరిసర ప్రాంతాల్లోని ప్రజలు ఎవ్వరికి ఇబ్బందులు లేవన్నారు. ఇక్కడి ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకొని ఆలయాన్ని నిర్మాణానికి అడ్డంకులు లేకుండా చూడాలన్నారు. దీనిపై తహసీల్దార్ స్పందించి ఆలయ నిర్మాణాన్ని పరిశీలించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగులమ్మ,రాధమ్మ, శ్యామలమ్మ,సుధ,గణేష్, హర్ష, వెంకటరమణ, శ్రీనివాసులు, కృష్ణప్ప, చెంగప్ప,అశోక్‌క్రీకాంత్,ఆంజనే యులు తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట మారెమ్మ దేవాలయం ఆక్రమణ స్థలం పై సర్వే



**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్ :**

మండల కేంద్రంలోని మారెమ్మ స్థలాన్ని ఆక్రమించారని గ్రామస్తులు మండల రెవెన్యూ అధికారికి ఫిర్యాదు చేయడంతో మంగళవారం రెవెన్యూ సిబ్బంది భూ అక్రములపై సర్వే చేపట్టారు. 1509 సర్వే నెంబర్లు గల తల్లి 98 సెంట్లు భూమిలో కొంతమేర ఆక్రమణకు గురైందని రెవెన్యూ సిబ్బంది తెలిపారు. ఈ సర్వే జరుగుతుండగా 15 09 సర్వే నెంబర్ కు పక్కనే ఉన్న 15 12/1 సర్వే నెంబర్ లోని ఒక ఎకరా 75 సెంట్లు గల రైతు తన భూమికి దారి చూపాలంటూసర్వేచేస్తున్నరెవెన్యూ సిబ్బందిని కోరాడు తాను ప్రస్తుతం గుడి ఉన్న ప్రభుత్వ స్థలం లో నుండి తన భూమి వద్దకు వెళ్తుండేవాడినని కానీ మారెమ్మ ఆలయానికి సంబంధించిన కొంతమంది గ్రామస్తులు తనను ఆ మార్గం నుండి వెళ్లేందుకు అభ్యంతరం చెప్పి 15 0 9 సర్వే నెంబర్ లోని మారెమ్మ స్థలంలో నుండి వెళ్లకుండా కంచెనుఏర్పాటుచేశారు దీంతో నా పొలానికి వెళ్లే దారిచూపాలని రెవెన్యూ సిబ్బందిని కోరారు. దీంతోమండలతహశీల్దార్‌కి దాని కోసం దరఖాస్తు చేసుకోవాలని సంబంధిత రైతుకు రెవెన్యూ సిబ్బంది సూచించడం జరిగింది. ఇక్కడ జరిగిన భూ ఆక్రమణ పై మండల తహశీల్దార్ కి రిపోర్ట్ ఇస్తామని సర్వేయర్ వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలోఆర్ఐ. భాస్కర్ రెడ్డి. విఆర్‌ఓలు అంజయ్యవీఆర్‌ఏలుఇన్చార్జి ఎస్ఐ. మహమ్మద్ రఫీ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్.కె.వ్యాలీ త్రిబుల్ ఐటీకి ఇద్దరు బోయినపల్లె హైస్కూల్ విద్యార్థులు ఎంపిక



**రాజంపేట, మేజర్‌న్యూస్ :** రాజంపేట మండలం కొత్త బోయినపల్లి ఎస్ జె ఎస్ ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇద్దరు విద్యార్థులు త్రిబుల్ ఐటీ కి ఎంపిక కావడం పట్ల మంగళ వారం ప్రధానోపాధ్యాయురాలు భారతి హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన పదవ తరగతి పరీక్షల్లో మండల స్థాయిలో గార్లపాటి ఫినిహాస్,ఎస్. అమీన్ బాషా లు అత్యుత్తమ స్థాయి లో మార్కులు సాధించి ఆర్. కె.వ్యాలీ త్రిబుల్ ఐటీ కి ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు ఓబులేసు, పి.జనార్దన్, బి.శేషగిరి, ఎస్.వి. రామరాజు,ఏ.శివ ప్రసాద్ గౌడ్,యస్. ప్రభాకర్‌రావు,యం.చెన్నకేశవులు, పి. విజయబాస్కర్,శ్రీరాములు,అనిల్, రాజయ్య, అమరావతి, ప్రణవి,సువర్ణ సుందరి,దార్ల శ్రీనివాసులు ఆచారి లు అభినందించారు

## పొంచి ఉన్న ప్రమాదం డ్రైనేజీ బండను మార్చండి : స్థానికుల ఆవేదన



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు పట్టణంలోని రంగ నాయకులపేట మరియు బృందావన్ కాలనీ పోయేదారి లో మురికినీరు వెళ్లే డ్రైనేజ్ కాలవ బండ విరిగిపోయి కాలవలోపడి ఉన్నప్పటికీ ఈ మార్గంలో కారు ట్రాక్టోరు బైక్లో రావాలంటే చాలా ఇబ్బందిగా ఉంది వెంటనే పంచాయితీ సంబంధిత అధికారులు అందరూ కలిసి ఈ డ్రైనేజీ కాలువ పైన బండను వేసిప్రమాదాలుజరగకుండా చూడాలని అక్కడ స్థానికులు కోరుతున్నారు.

# DSC (S.A. SOCIAL ) MODEL PAPER

**42.** క్రింది వాటిని జత పరచండి.

| | |
|---|---|
| 1. ఎమ్‌జిఆర్ | ఎ. 1965, 1971 |
| 2. జమ్ము కాశ్మీర్ రాజు | బి. బంగ్లాదేశ్ |
| 3. తూర్పు పాకిస్తాన్ | సి. డిఎమ్‌కె |
| 4. భారత్, పాకిస్తాన్ యుద్ధం | డి. రాజా హరిసింగ్ |

1. ఎ,బి,సి,డి  2. డి,సి,బి,ఎ
3. సి,డి,బి,ఎ  4.బి,సి,డి,ఎ

**43.** రాష్ట్రాల పునర్‌వ్యవస్థీకరణ చట్టం 1956 ప్రకారం ఎన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఏర్పడ్డాయి
1. 9 రాష్ట్రాలు, 4 కేంద్రపాలిత ప్రాంతాలు
2. 15 రాష్ట్రాలు, 5 కేంద్ర పాలిత ప్రాంతాలు
3. 14 రాష్ట్రాలు, 6 కేంద్రపాలిత ప్రాంతాలు
4. 7 రాష్ట్రాలు, 5 కేంద్ర పాలిత ప్రాంతాలు.

**44.** భారత ప్రజాస్వామ్యానికి పరీక్షాకాలం వంటిది?
1. 1985-95  2. 1975-85
3. 1986-90  4. 2000-2005

**45.** తెలుగు దేశం పార్టీ తొలిసారిగా అధికారంలోకి వచ్చిన సంవత్సరం?
1. 1982  2. 1985
3. 1987  4. 1989

**46.** క్రింది వాటిని జతపరచుము.

| | |
|---|---|
| 1. భారతీయ లోక్‌దళ్ | ఎ. పంజాబ్ |
| 2. డీఎంకే | బి. మ్యాన్ మార్ |
| 3. శిరోమణి అకాలీదళ్ | సి. 356వ అధికరణం |
| 4. రాష్ట్రపతి పాలన | డి. జనతాపార్టీ |
| 5. మొరార్జీదేశాయ్ | ఇ. ఉత్తరప్రదేశ్ |
| 6. తెలుగుదేశం పార్టీ | ఎఫ్. తమిళనాడు |
| 7. బర్మా | జి. ఎన్‌టిఆర్ |

1. ఎ,బి,సి,డి,ఇ,ఎఫ్,జి
2. జి, ఎఫ్,ఇ,డి,సి,బి,ఎ
3. ఇ,ఎఫ్,ఎ,సి,డి,జి,బి
4. డి,ఇ,ఎఫ్,జి,బి,ఎ,సి

**47.** క్రింది వాటిని జతపరచండి

| | |
|---|---|
| 1. ప్రపంచశాంతి | ఎ. పారిస్ |
| 2. ఐక్యరాజ్యసమితి | బి. హేగ్ |
| 3. అంతర్జాతీయ న్యాయస్థానము | సి. 1945 |
| 4. ప్రపంచ ఆరోగ్యసంస్థ | డి. యుఎన్‌ఓ |
| 5. యునెస్కో | ఇ. జెనీవా |

1. ఎ,బి,సి,డి,ఇ  2. ఇ,డి,సి,బి,ఎ
3. డి,సి,బి,ఇ,ఎ  4. సి,డి,ఇ,బి,ఎ

**48.** క్రింది వాటిని జతపరచండి.

| | |
|---|---|
| 1. యూనిసెఫ్ | ఎ. వీటో అధికారం |
| 2. యుఎన్‌ఓ ముఖ్య అధికారి | బి. బాలల అత్యవసర నిధఇ |
| 3. శాశ్వత సభ్యదేశాలు | సి. అమెరికా |
| 4. కమ్యూనిస్ట్ శిబిరం | డి. సెక్రటరీ జనరల్ |
| 5. పెట్టుబడిదారీ శిబిరం | ఇ. రష్యా |

1. బి,డి,ఎ,ఇ,సి  2. ఎ,బి,సి,డి,ఇ
3. ఇ,డి,సి,బి,ఎ  4. డి,సి,బి,ఎ,ఇ

**49.** క్రింది వాటిని జతపరచండి.

| | |
|---|---|
| 1. కాంగో స్వాతంత్ర్యం | ఎ. చిలి |
| 2. అమెరికా గూఢాచారి సంస్థ | బి. 1960 |
| 3.ఎస్. అల్లెండీ | సి. 1975 |
| 4. అంగోలా స్వాతంత్ర్యం | డి. తాలిబన్లు |
| 5. ఆఫ్ఘనిస్తాన్ లోని తీవ్రవాదులు | ఇ. సిఐఎ |

1. ఇ,డి,సి,బి,ఎ  2. ఎ,బి,సి,డి,ఇ
3. డి,సి,బి,ఎ,ఇ  4. బి,ఇ,ఎ,సి,డి

**50.** క్రింది వాటిని జతపరచండి.

| | |
|---|---|
| 1. ప్రచ్ఛన్న యుద్ధం | ఎ. అణుప్రమాదం |
| 2.సోషలిష్టు వ్యవస్థ | బి. 1984 |
| 3. చెర్నోబిల్ సంఘటన | సి. అమెరికా, రష్యా |
| 4. భోపాల్ గ్యాస్ దుర్ఘటన | డి. కాగడాలు పట్టుకున్నవాళ్ళు |
| 5. మైరా పైబి | ఇ. రష్యా |

1. ఇ,డి,సి,బి,ఎ  2. సి,ఇ,ఎ,బి,డి
3. ఇ,డి,బి,ఎ,సి  4. ఎ,బి,సి,డి,ఇ

**51.** ఉచిత న్యాయ సహాయం పొందటానికి వార్షిక ఆదాయం ఎంత ఉండాలి?
1. ఒక లక్ష రూపాయల కంటే ఎక్కువ
2. రూ. 50 వేల రూపాయలు
3. ఒక లక్ష రూపాయల కంటే తక్కువ
4. రెండు లక్షల రూపాయలు

**52.** మణిపూర్ రాజ్యాన్ని భారతదేశంలో విలీనం చేసిన సంవత్సరం?
1. 1995  2. 1947
3. 1949  4. 1965

**53.** బొట్టు బొట్టుగా కారే నీటి కుళాయి వల్ల సంవత్సరానికి ఎన్ని లీటర్ల నీరు వృధా అవుతుంది?
1. 1300 లీటర్లు  2. 1500 లీటర్లు
3. 1200 లీటర్లు  4. 1800 లీటర్లు

**54.** పెన్సిల్‌లో వ్రాయడానికి ఉపయోగపడే ఖనిజం పేరు ఏమిటి?



1. గ్రాఫైట్  2. చార్కోల్
3. కోల్  4. పైవన్నీ

**55.**ప్రపంచంలోనే అతి పురాతన శిలలు ఎక్కడ కలవు?
1. పశ్చిమ ఆస్ట్రేలియా  2. ఉత్తర అమెరికా
3. అంటార్కిటికా  4. దక్షిణ అమెరికా

**56.** కంప్యూటర్ పరిశ్రమలు ఉపయోగించే సిలికాను దేనినుండి తీస్తారు?
1. అల్యూమినియం  2. క్వార్ట్జ్
3. బాక్సైట్  4. ఏదీకాదు

**57.** మొదటి వేలా శక్తి కేంద్రాన్ని (టైడల్ ఎనర్జీ స్టేషన్) ఎక్కడ నిర్మించారు?
1. రష్యా  2. కెనడా
3. నార్వే  4. ఫ్రాన్స్

**58.** ప్రపంచంలోనే అధిక సంఖ్యలో భూ ఉష్ణ శక్తి కేంద్రాలను కలిగి ఉన్న దేశం ఏది?
1. ఫ్రాన్స్  2. రష్యా
3. అమెరికా  4. న్యూజిలాండ్

**59.** పది సంవత్సరాల వయస్సున్న బాలుడు ఒక తివాచీల కర్మాగారంలో పనిచేస్తున్నట్లయితే క్రింది ఏ ప్రాథమిక హక్కును ఉల్లంఘిస్తున్నట్లు?
1. పీడనాన్ని నిరోధించే హక్కు
2. స్వాతంత్ర్యపు హక్కు
3. సమానత్వ హక్కు
4. రాజ్యాంగ పరిహార హక్కు

**60.** నేపాల్ ప్రజలు ఏ సంవత్సరంలో దేశానికి కొత్త రాజ్యాంగాన్ని ఏర్పరచుకున్నారు?
1. 2015  2. 2014
3. 2002  4. 2001

**61.**ఈవీఎంలను ఉపయోగించటం వలన మనం బ్యాలెట్ పత్రాలు తయారీని ఆపి, ఎన్ని లక్షల చెట్లను రక్షించుకోగలిగాము?
1. 1,50,000  2. 1,25,000
3. 1,43,000  4. 1,30,000

**62.** రౌలత్ చట్టం ఎపుడు అమలులోకి వచ్చింది?
1. 1918, జనవరి 10
2. 1920 ఏప్రిల్ 10
3. 1919 మార్చి 10
4. 1919 డిసెంబరు 10

**63.** పశ్చిమ బెంగాల్ కేక్ మజ్దూర్ సమితి వర్సెస్ పశ్చిమబెంగాల్ రాష్ట్రం 1996లో ప్రభుత్వం క్రింది ఏ వ్యక్తికి నష్ట పరిహారం చెల్లించాలని తీర్పునిచ్చింది?
1. హకీమ్ షేక్  2. రహీమ్ షేక్
3. అజారుద్దీన్ షేక్  4. మహమ్మద్ షేక్

**64.**భారతదేశంలో గణతంత్ర రాజ్యాంగం ఏర్పడిన తర్వాత సుప్రీంకోర్టుని ఎప్పుడు ఏర్పాటు చేసారు?
1. 1950, ఆగష్టు 26  2. 1950 జనవరి 26
3. 1947 జనవరి 26  4. 1950 ఏప్రిల్ 20

**65.**ఆంధ్రప్రదేశ్ (అమరావతి) తెలంగాణ (హైదరాబాద్) లో ప్రత్యేక హైకోర్టులు ఎప్పుడు ఏర్పాటు చేసారు?
1. 2018 జనవరి 1  2. 2019 జనవరి 1
3. 2016 మే 7  4. 2017 జూన్ 5

**66.** భారతదేశంలో మొదటి గవర్నర్ జనరల్ ఎవరు
1. వారన్ హేస్టింగ్స్  2. లార్డ్ మౌంట్ బాటెన్
3. లార్డ్ రిప్పన్  4. వెల్లస్లీ

**67.** బ్రిటీష్ ఇండియా చరిత్ర అనే మూడు అతి పెద్ద సంపుటాల పుస్తకాన్ని ప్రచురించిన వారు ఎవరు?
1. జేమ్స్ లేండ్  2. జేమ్స్ మిల్
3. జేమ్స్ కిల్లర్  4. ఏదీకాదు

**68.** అంగ్లేయుల మొదటి కర్మాగారం 1651లో ఏ నది ఒడ్డున స్థాపించబడినది?
1. సరయు నది  2. యమునా నది
3. గోదావరి నది  4. హుగ్లీ నది

**69.** క్రింది వాటిలో క్వాజి అనగా అర్థం ఏమిటి?
1. కోశాధికారి  2. శాస్త్రవేత్త
3. న్యాయమూర్తి  4. వైద్యుడు

**70.** వేరియర్ ఎల్విన్ అదిమ తెగలను గూర్చి



రచించిన పుస్తకం పేరు ఏమిటి?
1. నోట్స్ ఆన్ ద ఖోండ్స్
2. నోట్స్ ఆన్ ది ట్రైబల్స్
3. నోట్స్ ఆఫ్ ద ఫారెస్ట్
4. నోట్స్ ఆన్ ద గ్రీన్

**71.** బహుదూర్ షా జాఫర్ మొఘల్ రాజులలో చివరి వాడని అతని మరణానంతరం అతని వారసులెవరు రాజులుగా గుర్తించడం జరగదని ఈ క్రింది ఏ గవర్నర్ జనరల్ ప్రకటించడం జరిగింది?
1. కల్నల్  2. డల్హౌసి
3. కానింగ్  4. మెకాలే

**72.** బారక్పూర్‌లో తన సైనిక అధికారిపై దాడి చేసినందుకు క్రింది ఏ యువ సైనికుడిని 8 ఏప్రిల్‌న 1857నఉరి తీసారు?
1. మంగళ్‌పాండే  2. యాదవ్ పాండే
3. సీతారం పాండే  4. రంగాదేవ్ పాండే

**73.** 1857 తిరుగుబాటులో తమ చురుకయిన పాత్రను పోషించినటువంటి స్త్రీలు ఎవరు?
1. ఝాన్సీ లక్ష్మీభాయి
2. రాణి అవంతిభాయి లోధి
3. బేగం హజరత్ మహల్  4. పైవన్నీ

**74.** ట్రాఫిక్ పోలీసు విధులకు సంబంధించి సరికాని అంశం
1. రహదారి రద్దీని క్రమబద్ధీకరిస్తారు, ప్రజలను అప్రమత్తం చేస్తారు.
2. క్షతగాత్రులను అత్యవసర సహాయాన్ని అందిస్తారు.
3. రహదారి వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పిస్తారు.
4.రహదారి నియమాలను ఉల్లంఘించకపోయినా జరిమానా విధించుట.

**75.** రహదారి భద్రత క్లబ్ లాంఛనంగా జనవరి 2010లో మొదట ఎక్కడ ప్రారంభించబడినది?
1. బెంగుళూరు  2. చెన్నై
3. ఢిల్లీ  4. హైదరాబాద్

**76.** చిన్నపిల్లలు రహదారిని దాటుటకు ఆచరిం చాల్సిన పద్ధతిని ఏమంటారు?
1.  2. కెర్బ్ డ్రిల్
3. ట్రాఫిక్ డ్రిల్  4. కిడ్స్ డ్రిల్

**77.** ఇన్ ద బజార్స్ ఆఫ్ హైదరాబాద్ అనే గేయాన్ని రచించినది ఎవరు?
1. శ్రీమతి సరోజినీ నాయుడు
2. శ్రీమతి శారదాబాయి
3. శ్రీమతి శాంతకుమారి
4. శ్రీమతి గీత సుబ్రహ్మణ్యం

**78.**వినియోగదారుల రక్షణ చట్టం ఎపుడు ఆమోదించబడినది?
1. జులై 9, 2019
2. ఆగష్టు 10, 2010
3. ఆగష్టు 15, 2019
4. ఆగష్టు 9, 2019

**79.** విద్యాహక్కు చట్టంలో గల అంశాలకు సంబంధించి ఈ క్రింది వాటిలో సరికాని దానిని గుర్తించండి?
1. పిల్లలు నిర్దేశించిన సామర్థ్యాలు సాధించేలా బోధనాభ్యాసంను మూల్యాంకనం ఉండాలి.
2. వయసుకు తగ్గ తరగతిలో చేర్చిన తర్వాత తోటి వారితో సమానంగా ఉండటానికి ప్రత్యేక శిక్షణ అవసరం లేదు.
3. ఎలిమెంటరీ విద్య పూర్తయ్యే వరకు పిల్లలకి ఎలాంటి బోర్డు పరీక్షలు నిర్వహించరాదు.
4. బడిలో చేరిన పిల్లల పేర్లు తీసివేయడం అదే తరగతిలో కొనసాగించడం చేయరాదు.

**80.** ప్రకృతి యొక్క రహస్యాల గురించి తెలియజేసే మాతృక గ్రంథాలు?
1. ఉపనిషత్తులు  2. అరణ్యకాలు
3. బ్రాహ్మణులు  4. అధర్వణవేదం

**81.** హరప్పా నాగరికత వికసించిన కాలం?
1. క్రీ.పూ. 2500-1700
2. క్రీ.పూ. 2500-1600
3. క్రీ.పూ. 2500-1500
4. క్రీ.పూ. 2500-1800

**82.** ఆంధ్రప్రదేశ్లో రాతి చిత్ర కళా స్థావరాలు సంబంధించి నందిపాడు కూడా ఒక ప్రముఖమైనటువంటి స్థావరాన్ని కలిగి ఉంది. మరి ఇది ఏ జిల్లాలో ఉంది?
1. నెల్లూరు  2. ప్రకాశం
3. చిత్తూరు  4. కడప

**83.** ఆంధ్రప్రదేశ్ పీఠభూమి ప్రాంతాల్లో వర్షాకాలం?
1. జూన్-నవంబర్  2. జూన్-అక్టోబరు
3. జూన్-డిసెంబరు  4.జూన్-సెప్టెంబరు

**84.** అరోమా కొండ ఎత్తు?
1. 1690మీ  2. 1685 మీ.
3. 1698మీ  4. 1683మీ

**85.** ప్రపంచంలో ఎత్తైన పీఠభూమి అయినటువంటి టిబెట్ పీఠభూమి సముద్ర మట్టం నుండి ఎన్ని మీటర్లు ఎత్తులో కలదు?
1. 4000-6000  2. 4000-6500
3. 3500-6000  4. 3500-6000

# కటారువారి పల్లిలో ఉప్పొంగిన గంగమ్మ



**రాజంపేట ,మేజర్‌న్యూస్** : రాజంపేట నియోజకవర్గం కూచివారి పల్లి గ్రామపంచాయతీ కటారు వారి పల్లె నందు ఎన్నో సంవత్సరాలుగా త్రాగునీటి కోసం ఎదురుచూస్తున్న గ్రామ ప్రజల కల కూటమి ప్రభుత్వం లో రాజంపేట తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం త్రాగునీటి బోరు డ్రిల్లింగ్ చేయగా ఉప్పొంగిన గంగమ్మ, ఆ గ్రామ ప్రజలు పుష్కలంగా త్రాగునీరు పడటంతో ఆ గ్రామ ప్రజలు మహిళలు ఆనందంతో కూటమి ప్రభుత్వానికి మరియు చమర్తి జగన్మోహన్ రాజు గ్రామం తరపున ధన్యవాదాలు తెలుపుతూ వారికి రుణపడి ఉంటామని తెలిపారు.

# ఫ్యాన్‌కు ఉరి వేసుకొని మహిళా మృతి

**సిద్ధవటం, మేజర్ న్యూస్ :** అనారోగ్యాలతో ఫ్యాన్ కు ఉరి వేసుకుని కొన ఊపిరితో కోటమి లాడుతుండగా స్థానికులు మంగళ వారం కారులో కడప రిమ్స్ తరలించారు మండలంలోని మాధ వరం-1 గ్రామం రోడ్ నెంబర్ 9 వెంకటేశ్వరపురం గ్రామంలో నివాసమున్న నందం జయలక్ష్మి ఉదయం 11 గంటల సమీపంలో తన నివాసంలో ఫ్యాన్ కు ఉరి వేసుకుని కొన ఊపిరితో ఉండగా స్థానికులు, భర్త నర్సింహులు హటాహుటిన మెరుగైన వైద్య సేవలు కోసం కడప రిమ్స్ తరలించారు ఈ సందర్భంగా భర్త నరసింహులు మాట్లాడుతూ మా భార్య జయలక్ష్మి కి మతిస్థిమితం లేదని తిరుపతి కడప వైద్యశాలలో కూడా వైద్యం చేపించామని అతిగా కోపం రావడం ఇంట్లో ఉన్న సామాన్లు పలగ కొట్టడం మానసిక పరిస్థితి బాగాలేదని కిరాణా షాపుకు కూరగాయలకు వెళ్లి వచ్చే లోపు నివాసంలో ఉన్న ఫ్యానుకు ఉరి వేసుకుని ఉండగా కొంతమంది స్థానికులతో కలిసి కడప రిమ్స్ తరలిస్తుండగా మా ర్గంలోమృతిచెందనితనకు పెంచల రామ్(5) అనే అబ్బాయి ఉన్నాడని తల్లి లేని బిడ్డగా మిగిలిపోయాడని తెలిపాడు ఈ విషయమై మండల ఎస్సై మహమ్మద్ రఫీ వివరణ కోరగా మృతి చెందిన జయలక్ష్మి తండ్రిసుబ్రమణ్యంఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవ పంచనామా నిమిత్తం కడప రిమ్స్ తరలింపు చేశామని అన్నారు.

# గిరిజన కాలనీలో ఐదు లక్షల రూపాయలతో సీసీ రోడ్డు



సిమెంటు రోడ్డుకు భూమి పూజ చేస్తున్న జడ్పీటిసి రత్నమ్మ

**రైల్వే కోడూర్,మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండల పరిధిలోని విపిఆర్ కండ్రిక గ్రామ పంచాయతీ లో గల లక్ష్మీ గార్డెన్ గిరిజన కాలనీ జడ్పీటిసి నిధులు 5 లక్షల రూపాయలతో సిమెంటు రోడ్డు నిర్మాణం కొరకు నిధులు మంజూరయ్యాయి. మంగళ వారం ఉదయం స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో సీసీరోడ్డునిర్మాణంకొరకు పూజ కార్యక్రమం లో పాల్గొన్న జడ్పీటిసి పాలెం కోట రత్నమ్మ, చంద్ర ,రమేష్‌రాజు , ప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీ జనార్ధరాజు, స్థానిక నాయకులు రాఘవేంద్ర రాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎర్రచందనం స్మగ్లర్ల అరెస్ట్

ఏడుగురుకి రిమాండ్ - నాలుగు దుంగలు, కారు, వస్తువులు స్వాధీనం

**ఓబులవారిపల్లి ,మేజర్‌న్యూస్ :** ఉన్నతాధికారుల ఆదేశాలు, రాబడిన సమాచారం మేరకు వై కోట అడవి ప్రాంతంలో స్మగ్లర్లపై దాడి చేసి అరెస్ట్ చేయడం జరిగిందని ఎస్సై మహేష్ నాయుడు తెలిపారు. ఎర్రచందనం అక్రమ రవాణా కు సంబందించి అందిన సమాచారం మేరకు వై .కోట చెరువు అలుగు సమీపంలో అడవి వైపు వెళ్లే దారిలో స్మగ్లర్లు అక్రమంగా నరికి ఎర్రచందనమును కారులో లోడ్ చేస్తూ ఉన్నారు. వారు పోలీసు వాహనమును చూసి రాళ్లదాడి చేయడం జరిగింది.పోలీసులు చాకచక్యముగా వారి దాడులనుండి తప్పించుకొని 7 మందిని పట్టుకొని వారివద్దనుండి కారు,4 ఎర్రచందనం దుంగలు,6 మొబైల్ ఫోన్లు,5 గొడ్డళ్లు,ఒక రంపమును, 3 టార్చ్ లైట్ లు మరియు వంట సామాగ్రిని స్వాదీన పరచుకోవడం జరిగిందని తెలిపారు . తిరుపతికి చెందిన ముత్యాల వెంకటేష్ మరియు తమిళనాడుకు చెందిన ఆరుగురు ఎర్రచందనం అక్రమ రవాణా కూలీలనుఅరెస్టు చేసి తిరుపతి ఎర్రచందనం కోర్టులో మేజిస్ట్రేట్ వారి ఎదుట హాజరు పరిచి, రిమాండ్ కు పంపించడమైనదని తెలిపారు.ఈ కేసులో తమిళనాడు రాష్ట్రముకు చెందిన ముగ్గురు ఎర్రచందనం సూత్రదారులు పరారీలో ఉన్నారని అన్నారు.మండలంలో ఏదైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినట్లు తెలిసినయెడల సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి, ముద్దాయిలపై చట్టపరంగా తగిన చర్యలు తీసు కోనబడునని ప్రజలకు పోలీస్ వారు మీడియా ద్వార విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సుష్మ పోషకాలను వాడితే మంచి దిగుబడులు




**చిట్వేల్,మేజర్‌న్యూస్ :** మండలం పరిధిలోని నేతివారిపల్లి, పెద్దూరు గ్రామాల్లో మంగళవారం మండల వ్యవసాయ అధికారి, సుధాకర్ పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకాన్ని అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబం లో ఒకరికి చొప్పున లబ్ధి పొందడానికి అన్ని చర్యలు తీసుకుంటున్ననట్లు, ఎవరైనా రైతుల పేర్లు లేకపోతే గ్రీవన్స్ ఆప్షన్ ఇచ్చిన తర్వాత వారి వివరాలు పంపి వచ్చేలా చేయడం జరుగు తుందని తెలిపారు. ప్రతి రైతు ప్రతి పంటలో సుష్మ పోషకాలను వాడితే మంచి దిగుబడులు పొందవచ్చని తెలిపారు. కాంప్లెక్స్ ఎరువులని దుక్కి లో మాత్రమే వేయాలని, పై పాటుగా వాడ రాదని తెలిపారు. రైతులు భూసార పరీక్షల ఆధారంగా ఏరువులు వాడాలని సూచించారు.అంతరపంటలు వేయడం వల్ల అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమం లో వి హెచ్ ఏ వెంకటాద్రి, కళ్యాణ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రంగనాథ స్వామి గుడి పరిశీలించిన ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున శర్మ

**సిద్ధవటం,మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన సిద్దోటం గ్రామంలో వెలిసిన రంగనాథ స్వామి గుడి అభివృద్ధికై మంగళవారం ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున శర్మ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగనాథ స్వామి గుడి ప్రాంగణంలో ఉన్న ముళ్ళ పొదలు పూర్తిగా తొలగింపు చేపట్టి గుడి ప్రహరీ గోడ దెబ్బ తిన్న ప్రాంతాలు గుర్తించి నిర్మాణ పనుల కోసం టెండర్లు పిలుస్తామని ఆలయ గోపురం శిథిలా అవస్థలో ఉందని మరమత్తులు చేయించేం దుకు ప్రతిపాదనలు పంపుతామని అన్నారు ఈకార్యక్రమంలోఎండోమెంట్ఇంచార్జ్ ఈవో శ్రీధర్ ఆలయ అర్చకులు రంగయ్య శాస్త్రి ఎండోమెంట్‌సిబ్బంది చంద్ర పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్లో పౌష్టిక ఆహారం పక్కదారి పట్టకుండా చర్యలు



**ఓబులవారిపల్లి,మేజర్‌న్యూస్ :** దేశవ్యాప్తంగా అంగన్వాడి సెంటర్లో శిశు సంక్షేమశాఖ మంత్రత్వ శాఖ ద్వారా అంగన్వాడి కేంద్రాల్లో బాలింతల, గర్భిణీల, చిన్నారుల, పౌష్టిక ఆహారం ప్రక్క దావ పట్టకుండా ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అంగన్వాడి సూపర్వైజర్ అనసూయమ్మ తెలిపారు. ప్రతి కేంద్రంలో పేస్ రికగ్నేషన్ ఆచరణలోకి తీసుకొని రానుందని ఆమె తెలిపారు .ఒకటో తేదీ నుండి అంగన్వాడి సెంటర్లో శ్రీకారం చుట్టనుందని ఆమె తెలిపారు.

## నేడు సబ్ కలెక్టర్ ఆఫీస్ వద్ద విఆర్ఏలు ధర్నా

**చిట్వేల్,మేజర్ న్యూస్:** జూన్ 25వ తేదీన రాజంపేటసబ్‌డివిజన్ ఆఫీసు వద్ద, సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో వీఆర్ఏలు ధర్నా చేస్తున్నట్లు రైతు సంఘం జిల్లా నాయకులు పంది కాలమని మరియు వీఆర్ఏల సంఘం డివిజన్ నాయకులు కొరముట్ల సుధాకర్ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలంటూ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవీఆర్ఏ లకు దక్కవలసినటు వంటి న్యాయమైన డిమాండ్లు ఏవి కూడా దక్కట్లేదనిఅందుకోసంఈధర్నా నిర్వహించడం. జరుగుతుందని వారు తెలియజేశారు.



## పంచాయతీ కార్మికుల వేతనాలు త్వరలో చెల్లిస్తాం



**పీలేరు మేజర్‌న్యూస్ :** గ్రామపంచాయతీ కార్యాలయంలో నూతనముగా వచ్చినడిపిఓ రాధమ్మ కు గ్రామపంచాయతీ కార్మికుల సమస్య పై మంగళవారం వినతి పత్రం ఇస్తూ పంచాయతీ యూనియన్ అధ్యక్షులు. బీవీ రమణ.ఆధ్వర్యంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రామయ్య, బీవీ రమణ మాట్లాడుతు గ్రామపంచాయతీ కార్మికులకు సమస్యలు పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేశారు.గతంలో ఉన్న ఈవో గురుమెహన్ జీతములో 26 మందికి ఇస్తున్న జీతం1000 రూపాయలు తగ్గించి ,రెండు నెలల జీతం ఇవ్వకుండా డిపిఓ ఆదేశాలు లేవని చెప్పి ఇవ్వకుండా కార్మికుల దగ్గర పని చేయిం చుకొని బకాయిలు పెట్టేసి వెళ్లారు. ఈ విషయమై డిపిఓ రాధమ్మ దృష్టికి తీసు కువెళ్తే వెంటనే స్పందించి మీకు రావాల్సిన వేతనాలు అమలు చేస్తానని హామీ ఇచ్చారు. వారికి పీలేరు గ్రామపంచాయతీ కార్మికుల తరఫున ధన్యవాదాలు తెలి పారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆర్ ఓబులయ్య చిట్టెమ్మ సుబ్బలక్ష్మి ధన భాగ్య రాజేశ్వరి ముబారక్ అశోక్ యూనియన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నందలూరు విద్యార్థులు ట్రిపుల్ ఐటికి ఎంపిక





**నందలూరు మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా నందలూరు మండలం నందు గల మహాత్మ జ్యోతి బాపులే బిసి గురుకుల పాఠశాల, నందలూరుకు చెందిన ముగ్గురు 10 వ తరగతి పూర్తి అయిన విద్యార్థినులు ట్రిపుల్ ఐటికి ఎంపిక అయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరి ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి విద్యార్థినులు అయినటువంటి వెంకట శైలజ ప్రణవిలు ఆర్కే వ్యాలీ కి ఎంపిక కాగా కాశి విశాలాక్షి నూజివీడుకు ఎంపిక అయ్యారు. ఈ సంవత్సరం ముగ్గురు విద్యార్థినులుట్రిపుల్ఐటికిఎంపిక అయినం దుకు పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.అలాగేజిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పాటూరునుండి ఇద్దరు విద్యార్థులు మనిదీప్, షణ్ముఖ శ్రీనివాస్ లు కూడా ట్రిపుల్ ఐ టి కి ఎంపిక కావడం జరిగింది అని పాటూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి లత మరియు ఉపాద్యాయులు అభినందించారు.

## చియ్యవరంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

– వ్యవసాయ అధికారి సందీప్

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :**

రైల్వేకోడూరు మండలంలోని చియ్యవరం గ్రామంలో పొలం పిలుస్తుంధి కార్యక్రమా న్ని నిర్వహించాము.ఈ కార్యక్రమంలో రైతులకు వరి, జోన్నా, ఇతర ప్రాధాన్య పంటల సాగు పద్ధతులు,సమయోచిత మందుల వాడకంపై మార్గనిర్దేశం ఇచ్చాము.మండల వ్యవసాయ అధికారి సందీప్ రైతులకు నేరుగా పొలాల్లో వివరాలు అందిస్తూ, మేలు చేసే సాంకేతిక తలనువివరించారు.పంటలలోవచ్చే దోమలు, తెగుళ్లు,పోషకలోపాలపైఅవగాహన కల్పించ బడింది.తద్వారాసమయానికిచికిత్స తీసుకోవ డం ద్వారా దిగుబడి పెరిగే అవకాశముందని .ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారులు వీహెచ్ఎ రాజేష్ వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.



## మంగపేట సమస్యలపై ఏపీఎండీసీ సిపిఓ గోపీనాథ్ ను కలిసిన ఎన్డీఏ కూటమి నాయకులు





**ఓబులవారిపల్లి మేజర్‌న్యూస్ :** ఓబులవారిపల్లి మండలం మంగంపేట నిర్వాసితుల సమస్యలపై ఏపీఎండిసి సిపిఓ గోపీనాథ్ ని కలిసి అక్కడున్న సమస్యల గురించి ఆయనకు తెలియజేసి పూర్తిగా చర్చించడం జరిగినదని తెలిపారు అంతేకాకుండా ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు. బిజెపి నాయకులు పులపత్తూరి రామసుబ్బారెడ్డి, తెలుగుదేశం నాయకులు గునిపాటి రాయుడు, జనసేన నాయకులు లావులూరి చరణ్, గ్రామ పెద్దలు, ఆర్ఆర్-1,2,3,4,5 గ్రామాల నిర్వాసితులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిసిన దండు శేఖర్ రెడ్డి

### వైకాపా మేధావుల విభాగాన్ని బలోపేతం చేయాలని సూచన



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి, వైఎస ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని రాష్ట్ర మేధావుల సంఘం కార్యదర్శి, ఎన్నారై దండు శేఖర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.మంగళవారం విజయవాడలోని తాడేపల్లి నివాసగృహంలో జగన్మోహన్ రెడ్డిని దండు శేఖర్ రెడ్డి కలిశారు.ఈ సందర్భంగా వీరిద్దరూ రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి బలోపేతంపైన చర్చించారు. మేధా వులు, విద్యావంతులు, ఉద్యోగస్తులు, విద్యార్థులు, యువకులు వైఎస్ ఆర్సిపివైపు ఆకర్షింపు చేసేలా కార్యక్రమాలు నిర్వహించాలని సూచిం చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ఏడాదిపైన అవుతున్న ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చ లేదని,ఈ హామీలు నెరవేర్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా నిరసన కార్యక్రమాలు చేపట్టాలనిదండు శేఖర్ రెడ్డిని ఆదేశించారు. ముఖ్యంగా మదనపల్లి నియోజకవర్గంలో వైసిపిను బలోపేతం చేసే విషయంపై చర్చిం చారు.నియోజకవర్గంలో ఉన్న వైసిపి ముఖ్య నాయకులను కలిసి పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.తనకు రాష్ట్రస్థాయి లో మేధావుల సంఘం కార్యదర్శి పదవి ఇచ్చినందుకు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిలకు దండు శేఖర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## కూటమికి యువత దూరం: యలగచర్ల శివప్రసాద్ రెడ్డి




**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో నిరుద్యోగులకు యువతకు కూటమి ప్రభుత్వం వెన్నుపోటు పొడిచారని జీవితాలతో చెలగాటమాడుతున్నారని అన్నమయ్య జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు యలగ చర్ల శివప్రసాద్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాకు చెందిన సోమవారం అన్నమయ్య జిల్లాకు చెందిన వైసిపి యువత నిరుద్యోగులతో యువత పోరు కార్యక్రమాన్ని నిర్వహించామని ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున యువత పాల్గొని విజయవంతం చేశారని ఆయన ఇందుకు సహ రించిన నాయకులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పేరుకుపోయిన ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు, ఉద్యోగం లేదు బృతి లేదు భవిష్యత్తు లేదు అన్న నినాదా లనువినపడడంలేదని రాష్ట్రంలో నిరుద్యోగులకు శఠగోపం పెట్టడంలో కూటమిప్రభుత్వానికితిరుగులేదని ఆయన ఎద్దేవా చేశారు. ముఖ్యంగా ప్రతి నిరుద్యోగికి 3000 బృతి ఇచ్చామని ఎగర కొట్టడం వాస్తవం కాదనిఆయన కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్‌జగన్మోహన్‌రెడ్డిఆదేశాలమేరకుఅన్నమయ్య జిల్లాలో యువత పోరు కార్యక్రమం విజయవంతమైందని నిరుద్యోగులు ఎంతో ఈ కార్యక్రమాన్నివిజయవంతంచేసివారి గొప్పతనాన్ని చాటారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల సానుభూతి ప్రకటించి వారికి ఇచ్చినహామీలనునెరవేర్చాలనియలగచర్లశివాప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.